# ఏరోప్లేన్ టాటా!

## అద్దేపల్లి సుచిత్రాదేవి

"ఏరో ప్లేన్ టాటా! ఏరోప్లేన్ టాటా!"

ఎదురింటి గేటు దగ్గర పిల్లలు వుత్సాహంగా గొంతెత్తి అరుస్తున్నారు. ఆకాశంలో వెళుతున్న ఏరోప్లేన్ను చూస్తూ.

ఏరోప్లేన్ టాటా!" వాళ్ళందరి అరుపులు కాక ఎక్కడ్నుంచో దూరంగా నా చెవులకి మాత్రమే వినిపిస్తుందో చిన్న పిల్లాడి స్వరం.

"కన్నా!"

అమాయకంగా, ముద్దుగా వుండే పసివాడి రూపం నా కళ్ళలో కదలాడింది. ఆ రూపం వూహలోకి రాగానే మనసుని మెలిపెడుతూ ఓ బాధావీచిక!

కన్నాని నేనెప్పటికీ మర్చిపోలేను! కన్నా మనసులోకి రాగానే ప్రేమ, వాత్సల్యం, ఆపై జాలి ఎలా కలుగుతాయో అలాగే అపూర్వ గుర్తుకురాగానే ఆశ్చర్యం అసహ్యం కూడా కలుగుతాయి నాలో.

అపూర్వ! పేరెంత అందమైనదో రూపం కూడా అంత సౌందర్యాన్ని స్వంతం చేసుకుని వుంటుంది. స్త్రీ భర్త స్కూటర్కి ఆక్సిడెంటయి అక్కడికక్కడే చనిపోయ్యాడు.

ఒకేఒక్క రోజులో అపూర్వకి ఇటు కొడుకు పుట్టడం, అటు భర్త చనిపోవటం రెండూ జరిగాయి. అందరూ ఆమెకెంతో అన్యాయం జరిగిపోయిందని ఏడ్చారు. పుట్టిన పిల్లవాడి జాతక ప్రభావం అన్నారు ఎవరో.

అన్నదెవరో కానీ ఆ మాట అపూర్వ మనసులో బలంగా నాటుకుపోయింది. బిడ్డను కన్నదే కానీ పసికందు ముఖం చూడను కూడా ఆమె ఇష్టపడటం లేదని పనిమనిషి చెపుతుంటే విని ఆశ్చర్యపొయ్యాను. పనిమనిషి నాకు న్యూస్ రీడర్ లాంటిది. నేను విన్నా వినకపోయినా తను పనిచేసే ఇళ్ళల్లోని మంచీ చెడూ తనలో తను గొణుక్కుంటున్నట్లు చెపుతూనే వుంటుంది.

నేను పొద్దున వెళితే ఏ రాత్రికో ఇల్లు చేరుతుంటాను. గదిలో వున్నంత సేపూ నా ఆలోచనలు, నా

పసిపిల్లలక్కావలసింది వేళకింత అన్నమేనా? ప్రేమ, అభిమానం లేని అన్నం తిని గాలికి పెరిగి పెద్దయితే వాళ్ళెలా తయారవుతారు? అది గ్రహించరేం వీళ్ళు? నేనేం చేయగలను? కర్మసాక్షిగా అన్నీ చూస్తూండటం కన్న!

అంటే శారీరకంగా ఎంత అబలో మానసికంగా అంత కోమలంగా వుంటుందనుకునే వాడిని నేనెప్పుడూ. లాలిత్యమూ, సౌకుమార్యమూ ఆడవారిలో తప్పక వుండే సుగుణాలని నా నమ్మకం. మొట్టమొదటిసారిగా అపూర్వని చూసినప్పుడు పారిజాత సుమం లాంటి ఆ అమ్మాయికి నవనీతం వంటి స్వభావమూ వుంటుందనుకున్నాను కానీ ఆమె కఠిన శిలకంటే కరుగ్గా ప్రవర్తించగలదని అనుకోలేకపొయ్యాను.

అపూర్వ మా ఇల్లు కలవారమ్మాయి. నేనీ ఇంట్లోకి వచ్చేముందే ఆమెకి పెళ్ళయిందట. ఆమె, ఆమె భర్త గువ్వలజంటలా ఎంతో సంతోషంగా, చక్కగా వుండేవాళ్ళు. అపూర్వకి నెలతప్పిందని వాళ్ళ ఇంట్లో ఎన్నో వేడుకలు చేసారు. నెలలు నిండాయి. పండంటి కొడుకు పుట్టాడు. కానీ అనుకోని ప్రమాదం ఆరోజే జరిగింది. బిడ్డను చూసుకునేందుకు హాస్పిటల్కి వస్తున్న ఆమె రాతలు, నా చదువు అలా గడిచిపోతుంటే నాకు పనిమనిషి మాటల్లో నిత్యం విన్పించే పిల్లవాడి ప్రస్తావన వలన వాడు నాకు తెలియకుండానే నా మనసులో చోటు చేసుకోసాగాడు. కన్నతల్లి తన బిడ్డను ప్రేమించక పోవటమేమిటి? తనను దారుణంగా మానభంగం చేసిన వాడి బిడ్డనైనా సరే. ఆ మగాడి నెంత ద్వేషించినా తన కడుపులో పెరిగి, తను జన్మనిచ్చిన పాపాయిని తల్లి అక్కున చేర్చుకుంటుందే కానీ అసహ్యించుకోదు, ద్వేషించదు! కానీ ఇక్కడ నేను ఓ విపరీత ధోరణిని చూస్తున్నాను. అపూర్వకి కొడుకు నీడన్నా చిరాకు, కోపం. ఆ పసివాడి ఆలనా పాలనా అమ్మమ్మ, పనిమనిషే చూసుకునే వాళ్ళు. కన్నతల్లికే అక్కర్లేని బిడ్డంటే భూమాతకీ భారమని సామెత. అపూర్వ తల్లిదండ్రులకీ ఆ పసివాడంటే చులకన, చిన్నచూపే. ఏదో తమ కూతురు కడుపున పుట్టాడు కాబట్టే వాడ్ని లోకానికి వెరచి పోషించేవాళ్ళు.

వాడికి పేరు పెట్టాలని ఆ ఇంట్లో ఎవరికీ అనిపించలేదు. పనిమనిషే ఓసారి స్నానం చేయిస్తూ "కన్నయ్యా, కన్నా" అని పిలిస్తే, అదే పేరుగా స్థిరపడిపోయింది.

కన్నా ఎంతో ముద్దుగా వుండేవాడు. రెండేళ్ళ వాడయ్యాడు. వేళకేదో పెట్టింది తిని తన మానాన తను ఆడుకునేవాడు. ఎప్పుడూ ఓ నిక్కరు వేసుకుని తిరుగుతుండేవాడు. రోజూ పొద్దునపూట కొంచెం సేపు కన్నాతో గడపటం నా దిన చర్యలో ఒక భాగమైపోయింది. కన్నాని వాళ్ళింట్లో వాళ్ళు చూసే పద్ధతికి నాకు చాలా బాధవేసేది. వాడ్ని నేను పెంచుకుంటే! అనిపించేది. ఎప్పుడో ఓసారి అద్దె ఇస్తూ అడిగిచూసాను.

"అదేమిటి బాబూ, పసివాడికింత అన్నం పెట్టలేక పోతున్నామా? నలుగురూ ఏమనుకుంటారు? మేమెవ్వరికీ ఇవ్వము" అనేసారు కన్నా తాతగారు.

పసిపిల్లలక్కావలసింది వేళకింత అన్నమేనా? ప్రేమ అభిమానం లేని అన్నం తిని గాలికి పెరిగి పెద్దయితే వాళ్ళెలా తయారవుతారు? అది గ్రహించరేం వీళ్ళు? కానీ నేనేం చేయగలను? కర్మసాక్షిగా అన్నీ చూస్తూండటం కన్న!

ఓ రోజు పొద్దున నా గదిలో కిటికీ దగ్గర నిలుచుని షేవింగ్ చేసుకుంటున్నాను. అక్కడ్నుంచి పెరడంతా బాగా కనిపిస్తుంది.

పెరట్లోకి అపూర్వ వచ్చింది పళ్ళ బ్రష్ చేసుకుంటూ, కన్నా కూడా తన బుచ్చి బ్రష్ని నోటిలో తిప్పుతూ అక్కడే వున్నాడు. అంతలో రంగురంగుల సీతాకోక చిలుకొకటి మందార చెట్టుమీదకి ఎగురుతూ వచ్చింది. దాన్ని చూసిన కన్నా సంబరపడిపోతూ అటుపెరుగెత్తాడు కుతూహలంగా. అది ఆ మొక్క మీదనుంచి ఈ మొక్క మీదకి ఎగురుతుంటే కన్నా కూడా దానితోపాటు తిరగసాగేడు. ఆ పరుగుల్లో వెనుకనించి అపూర్వని ఢీ కొన్నాడు.


పరాగ్గా వున్న ఆమె తూలిపడబోయి నిలదొక్కుకుంది. ఆ వెంటనే విసురుగా లేచిన ఆమె చేయి వాడి లేత వీపుని గట్టిగా తాకింది.

"వెధవా, తెల్లవారిందా గంతులకి, ఒక్కక్షణం కామ్గావుండలేవూ?" బిత్తరపోయిన వాడు వెక్కుతూ దూరంగా వెళ్ళి నిలుచుకున్నాడు. ఆ పాల బుగ్గలపై కన్నీరు తుడిచి దగ్గరకు తీసుకుని వూరడించే వారెవరూ ఆ ఇంట్లో లేరని వాడికి తెలుసు.

అందుకే ఏడుస్తూ ఎవరిదగ్గరకూ వెళ్ళలేక అక్కడే తులసికోట అరుగుపై కూర్చున్నాడు. తన చిన్ని చిన్ని చేతులతో తడి చెక్కిళ్ళను తుడుచుకుంటూ.

"ఛీ ఎలాంటి తల్లి ఈమె?!" ఆ దృశ్యానికి నాకు అపూర్వపై ఏవగింపు కలిగింది. పిల్లలన్నాక గంతులేయకుండానే వుంటారా? లోకాన తల్లులంతా అలాగే వుంటే బహుశా ప్రపంచంలో మమతా, మానవతా అన్న పదాలకి అర్థమే తెలిసేది కాదు మానవాళికి.

ఓ రోజు పనిమనిషి చాలా గొప్ప వార్త చెవిన పడేసింది. అపూర్వ మళ్ళీ పెళ్ళి చేసుకుంటుందిట! ఓ రచయితగా అది నేను ప్రశంసించదగ్గ విషయం. నిజానికి అపూర్వ వయసెంతని? ఆమె తొలి వివాహ



కాలం ఎంతని? అందుకే మళ్ళీ పెళ్ళి చేసుకోబోవటం అన్నది సంతోషకరమైన విషయమే. పెళ్ళికొడుకెవరో కానీ అభినందనీయుడు. అయితే కన్నా జీవితంలోనే ఏ మార్పూ వుండబోదు. వాడి నీడను చూస్తూనే విసుక్కునే అపూర్వ కొడుకుని తనతో తీసుకెళ్ళడం అన్నది వట్టిమాట అనుకున్నాను. నేననుకున్నట్లే జరిగింది. పెళ్ళి తిరుపతిలో జరిపి ఇంటి దగ్గర ముఖ్యమైన కొద్దిమందిని పిలిచి సింపుల్‌గా రిసెప్షన్ ఇచ్చారు.

పెళ్ళి కొడుకు హుందాగా, సంస్కారవంతంగా వున్నాడు.అతనికి బొంబేలో ఏదో బిజినెస్సుందట. బాగా వున్నవాళ్ళేనట. అపూర్వ చాలా రోజుల తర్వాత నవ్వుతూ, తుళ్ళుతూ సంతోషంగా కనిపించింది. పోనీ తను పోగొట్టుకున్న జీవితం మళ్ళీ లభించింది కదా. కనీసం ఆ సంతోష సమయంలో అన్నా తను కన్న ఆ నిర్భాగ్యుడ్ని ఓ క్షణం దగ్గరకు తీసుకోకూడదూ? ఊహూ! ఆమెకి వాడసలు గుర్తేవున్నట్లు లేదు. ఆ వేడుకలో కన్నాని ఎక్కడికి పంపారో తెలియదు. కానీ వాడి జాడే కనపడలేదు నాకు. అపూర్వకి కొడుకున్నట్లు వీళ్ళు దాచిపెట్టారేమో అనుకున్నాను.

అపూర్వ భర్తతో బొంబే వెళ్ళిపోయిన తర్వాత అప్పుడు తీసుకుని వచ్చారు పిల్లవాడ్ని అమ్మమ్మా, తాతయ్యగార్లు. తెలిసిన వాళ్ళింట్లో వుంచారుట. బొద్దుగా, ముద్దుగా వుండే పిల్లాడు ఆ నాలుగు రోజులకే ఎంతో చిక్కినట్లు కనిపించాడు.

''అమ్మేది?'' అని వాడు అమాయకంగా పదేపదే అందరినీ అడుగుతుంటే ఎవ్వరూ చెప్పకపోగా అంద రూ కసిరారుట వాడ్ని.

''వాళ్లే అమ్మట అమ్మ! పుట్టీ పుట్టగానే తండ్రిని పెంచారు. దాన్నివాళ్ళు ఏ నీడ సోకకుండా సుఖపడని'' అంటున్న వాళ్ళ అమ్మమ్మ మాటల్ని నేనూ విన్నాను.

తల్లి తననెంత నిరాదరించినా కన్న మనసులో మాత్రం ''అమ్మ'' అంటే అనంతమైన ప్రేమ! తనేదో క్షమించరాని నేరం చేసాడు. అందువల్లనే తల్లికి తనంటే కోపం, అన్న ఆలోచన వాడి పసి హృదయంలో పాతుకుపోయింది.

అయితే ఆ తప్పేమిటో మాత్రం వాడి చిన్ని

బు్రకి అంతుపడుతున్నట్లు లేదు. తన అపరాధం ఏమిటని అడిగితే బహుశా ఆ సర్వాంతర్యామి కూడా చెప్పలేడేమో, జాలిగా చూడటం కన్నా.

కన్నా నా దగ్గరకు ఎప్పుడొచ్చినా ఎక్కువగా తల్లి గురించే మాట్లాడేవాడు. నాకు మాత్రం అపూర్వ గుర్తుకు వస్తూనే చిరాకు వేస్తుంది. కానీ కన్నా తృప్తికోసం ఏదో ఒకటి చెప్పకతప్పేది కాదు.

ఎప్పుడూ, "అమ్మ ఇప్పుడేం చేస్తుంటుంది? అసలెక్కడికి వెళ్ళింది? ఇన్ని రోజులైనా రాలేదేం? పెద్దయి తను బాగా చదువుకుంటే కూడా తీసుకువెళుతుందా?" ఇలాంటివే ఎన్నో ప్రశ్నలు వేసేవాడు.

కన్నాకి నాలుగేళ్ళు వస్తున్నా అన్నిమాటలు వచ్చాయి కానీ "ర" పలికేది కాదు. "ల" అనేవాడు. రింగ రింగ రోజెస్ నేర్పిస్తే వాడది ముద్దుగా "లింగ లింగా లోజెస్" అని చెప్పేవాడు.

నేను వాడికేదేదో చెప్పి అపూర్వని మరచిపోయేలా చేయాలని ప్రయత్నించేవాడిని. కానీ వాడికేమో అన్నిటికన్నా అమ్మధ్యాసే ఎక్కువుండేది.

పెళ్ళి చేసుకుని వెళ్ళిన అపూర్వ మళ్ళీ సంవత్సరం తర్వాత పుట్టింటికి వచ్చింది ఎవరిదో బంధువుల పెళ్ళని. ఒక్కతే వచ్చింది. ఏడాది తర్వాత వచ్చిన తల్లిని చూసి కన్నా ఎంత పొంగిపొయ్యాడో. తన కోసమే వచ్చినట్లు గంతులేసాడు. అయితే వాడి సంతోషం ఎక్కువసేపు వుండలేదు. ఇంతకుమునుపు అపూర్వ వాడిని కోపంతోనో, అయిష్టంతోనో తిడ్తూండేది. ఇప్పుడు వాడి వునికినే భరించలేనట్లుంది కాబోలు. ఏదో రాగానే ఓసారి ముభావంగా పలకరించి కానీ ఒక్కసారి కూడా వాణ్ని దగ్గరకు తీసుకోలేదుట. నాలుగేళ్ళ కన్నా "అమ్మకి నేనంటే ఇంకా కోపం పోలేదా అంకుల్" అని వెక్కి వెక్కి ఏడుస్తుంటే నా హృదయం ద్రవించిపోయింది.

"అవును మరి వాణ్ని తొమ్మిది నెలలు మోసినందుకు భర్తను పోగొట్టుకున్నాననుకుంది. నష్టజాతకుడని జన్మనిచ్చినప్పట్నుంచీ వాణ్ని ద్వేషిస్తూనే గడిపింది. ఏదో తాను సంతోషంగా వున్న ఈ రోజుల్లో వాణ్నికాస్త దగ్గరకు తీసుకున్నా, తాకినా ఆ ఆనందమూ దూరమవుతుందన్న భయం కాబోలు. మూఢ నమ్మకాలూ నీళ్ళూ!" కసిగా తిట్టుకున్నాను మనసులో.

ఆరోజు అపూర్వ వూరికి వెళ్ళిపోతుంది. ఒంట్లో కాస్త నలతగా వున్నట్లనిపిస్తే నేనారోజు ఆఫీసుకి సెలవు పెట్టి గదిలోనే వున్నాను. కింద అపూర్వ ప్రయాణానికి సిద్ధమవుతుంటే కన్నా నా గదిలోనే వుండిపోయాడు. వాడెందుకో చాలా డల్‌గా కనిపించాడు నా కళ్ళకి. ఓ కామిక్స్ బుక్ తీసుకుని బొమ్మలు చూస్తూ, పేజీలు తిప్పుతూ కామ్‌గా కూచున్నాడు. వాడి మనసంతా తల్లి చుట్టూనే తిరుగుతుందని నాకు తెలుసు.

కింద ఆటో వెళ్ళిపోయింది. "వెళ్తూ వాడికోసారి "టాటా" అయినా చెప్పకూడదూ?" వూరుకోలేని నా మనసనుకుంది.

"అంకుల్, అమ్మ రైల్లో పోతుందా, ఏరోపెయిన్లోనా?" పుస్తకం పడేసి నా దగ్గరకొచ్చి అడిగాడు చిన్నగా కన్నా. నేనేదో చదువుకుంటూ యథాలాపంగా చెప్పాను "ప్లెయిన్లో!" కన్నా కిందకెళ్లిపోయాడు.

ఓ గంట తర్వాతనుకుంటాను, నేను పుస్తకం మూసేసి వీధివైపు కిటికీ దగ్గరకొచ్చి నిలుచున్నాను. సరిగ్గా అప్పుడే ఆకాశంలో ఓ ప్లేన్ వెళుతుంది.

ఎప్పట్నుంచి కాచుకుని వున్నాడో కింద కన్నా. ఆ విమానంలోనే తన తల్లి వెళుతుందనుకున్నట్లున్నాడు.

"ఏలోప్లేన్ టాటా! ఏలోప్లేన్ టాటా!" అరుస్తూ చెయ్యూపుతున్నాడు. ప్లేన్ కనుమరుగవుతున్నకొద్దీ దాన్ని చూస్తూ. చెప్పాలన్న కోరికతో కాబోలు గేటుదాటి రోడ్డుపైకి పరుగెత్తాడు కన్నా. "ఏలోప్లేన్ టాటా!" సరిగ్గా అప్పుడే రోడ్డుపై స్పీడుగా వస్తున్న ఓ ఇండ్‌సుజికీ వాడికి విసురుగా డాష్ ఇచ్చింది. కన్నా చిన్ని శరీరం ఎగిరి వెళ్ళి ఆ పక్కనే వున్న రాతిగోడకి కొట్టుకొంది. దెబ్బ ఎక్కడ తగిలిందో, ఎలా తగిలిందో కానీ వెంటనే ప్రాణం పోయినట్లుంది. అంతా ఒక్కక్షణంలో జరిగిపోయింది.

"కన్నా ఎంత న్యాయం చేసావురా" మా ఇల్లుకలవారు వీధిలోకి పరుగెత్తారు. ఆ ప్రాంతమంతా జనం నిండిపోయారు.

"కన్నా... కన్నా చనిపొయ్యాడా?!" నేను ఆచేతన్నయిపోయి చూస్తున్నాను.



అడగండి

పక్కింటి రాము, ఎదురింటి రాధ ఫోన్‌ద్వారా ప్రేమయజ్ఞం సాగిస్తున్నారు.

ఒకసారి రాధ కోసం ఫోన్‌చేస్తే వాళ్ళమ్మ లైన్‌లోకి వచ్చింది.

"హల్లో మైడియర్ స్వీట్ కిస్!" అన్నాడు రాము.

"అంటే ఏంటి నాయనా" అందామె.

"మీ అమ్మాయినే అడగండి చెబుతుంది!" అనేసి నాలుక కొరుక్కున్నాడు రాము ఫోన్ పెట్టేస్తూ.

—ఎల్.పి.చంద్ర (ధర్మవరం)

"కన్నా ఎంత పిచ్చి తండ్రివిరా, నిన్నేమాత్రం పట్టించుకోని తల్లికి వీడ్కోలు చెప్పాలని, ఈ లోకం నుంచే వీడ్కోలు తీసుకున్నావా?!"

"కనీసం ఈ సమయంలో కంట్లో నలకపడైనా అపూర్వ కంటిలో నుంచి రెండు నీటి బింధువులు రాలితే అది కన్నా శరీరంపై పన్నీటి జల్లవుతుందేమో!" నా కళ్ళల్లో నీళ్ళు!

"ఏరోప్లేన్ టాటా, ఏరోప్లేన్‌టాటా!" విమానం పైన రౌండ్స్ కొడుతున్నట్లుంది. దాన్ని చూస్తూ ఎదురింట్లో పిల్లలు వుత్సాహంగా అరుస్తున్నారు.

నేను ఆ శబ్దాలు వినిపించకుండా కిటికీ తలుపేసేసాను.

*

---



జాలం?

'నీ ఏడ్పు మన్నేడు' అంటూ రణధీర్‌కపూర్‌ను వదిలి వేరే వుంటోంది బబిత. హాన్నా సక్సెస్ తర్వాత ఆ బబితే అంటుంది— "ఆయన ఎంత టాలెంటెడో నాకు తెలీదా? కాకపోతే చెడ్డకాలం కలిసిరాలేదు అంతే. మేమేదో వేరైపోయి, ఇద్దరం వేర్వేరు పెళ్ళిళ్ళు చేసుకుంటాం అని ఎదురు చూడకండి. మేమిద్దరం ఒకరికొకరికి చెడ్డ ఎడిక్టెడ్ అయిపోయాం" అంటూ ఫక్కుమంటూ నవ్వుతుంది.

భార్యాజాలం అంటే ఇదీ!

—ఆర్డీ

